# SWETCHA GORA EYE BANK

Established by **Vasavya Mahila Mandali**

*Life Member – Eye Bank Association of India*

*Membership No.Inst-L-763*

**Nasthika Kendram, Benz Circle, Vijayawada-520 010 A.P.**

**E-mail:**vasavya@swetchagoraeyebank.org **Ph:**2472370, 9704020303

**Website:**www.swetchagoraeyebank.org



| *Founder President* | *President* | *Secretary* | *Executive Director* |
|---|---|---|---|
| **Chennupati Vidya ExMP** | **Dr B Keerthi** | **G Rashmi** | **Dr G SAMARAM** |


ప్రచురార్థం

## స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ అధ్వర్యంలో నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు ప్రారంభం

– విజయవాడ 25.8.2021

"నేత్రదానం మహోన్నత దానం. మరణాంతరం చేయగలిగేది నేత్రదానం ఒక్కటే. ఒకరి నేత్రదానం ఇద్దరి జీవితాలలో వెలుగుని నింపుతుంది. మరణించిన తర్వాత కూడా మరొకరిలో జీవించడం ఉంటుంది. నేత్రదానం గురించి అపోహలు విడనాడాలి. నేత్రదానానికి ముందుకు రావాలి" అని పూర్వ లయన్స్ గవర్నర్ డా॥పుట్టగుంట సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన నాస్తికకేంద్రం కాన్ఫరెన్స్ హాలులో స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసి నేత్రదానానికి పిలుపునిచ్చారు. ఈ ప్రారంభ సభకు మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆంధ్రప్రదేశ్ శాఖ ఛైర్మన్ డా॥ఎ.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 30లక్షల మందికి పైగా నేత్రదానంతో చూపు వచ్చే నల్లగుడ్డు అంధత్వం ఉన్నవారు ఉన్నారని, కాని ఏటా కేవలం 25వేల మంది మాత్రమే తమ మరణాంతరం నేత్రాలను దానం చేస్తున్నారని అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి నేత్రదానం గురించి విశేషంగా కృషి చేయ సంకల్పించిందని అన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥సమరం మాట్లాడుతూ భారతదేశంలో ఏటా 80లక్షల మందికి పైగా మరణిస్తున్నప్పటికీ నేత్రదానం చేసేవాళ్ళు కేవలం వేల సంఖ్యలో ఉన్నారన్నారు. నేత్రదానాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా॥కీర్తి మాట్లాడుతూ నేత్రదానం మనిషిలోని మానవత్వానికి ప్రతీక అన్నారు. వ్యక్తి మరణించిన ఆరు గంటలులోగా నేత్రాలను సేకరించాలన్నారు. నేత్రదానానికి ఏ వయస్సు వారి నేత్రాలైనా పనికి వస్తాయన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ గత 25సంవత్సరాలుగా నేత్రదానం విషయంలో ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ఈ సభలో నేత్రవైద్యులు డా॥విజయశేఖర్, లయన్ డా॥కామినేని అశోక్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. తొలుత ముఖ్య అతిథుల చేతుల మీదుగా నేత్రదానంపై అవగాహన కల్పిస్తూ స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ రూపొందించిన పలు పోస్టర్లని విడుదల చేసారు. వాసవ్య మహిళా మండలి కార్యదర్శి శ్రీమతి రశ్మి వందన సమర్పణ చేసారు.